# త్యాగం



## పాలకోడేటి సత్యనారాయణరావు

మాధవరావును చూసి ఆఫీసులో అందరూ ఆశ్చర్యపోయారు. ఆరోజు పొద్దున్న మాధవరావుకు తన్ను తానే అద్దంలో చూసుకునే సరికి, చెప్ప లేనంత ఆశ్చర్యం కలిగింది–ఎదురుగా అద్దంలో కనిపిస్తూన్న వ్యక్తి తనేనా అని చాలాసేపు అలా చూస్తూ వుండిపోయాడు దేశంలో ఎన్ని రకాల మోసాలైనా జరుగుతూ ఉండివుండవచ్చు కానీ, ఇంకా కళ్ళూ, చెవులూ లాంటి ఇంద్రియాలు మాత్రం తమ యజమానిని మోసం చేయటం ప్రారంభించలేదు. అందుకే...ఈ సంగతి తెలిసినవాడు కాబట్టి, మాధవరావు అద్దంలో కనిపించేది తన బొమ్మే అనుకుని ఇంకా ఆ తర్వాత అద్దంకేసి చూడటం మానేశాడు.

నువు ఇల్లు కదలకుండా ఉండేపక్షంలో నీకు సంవత్సరం గడువు ఇయ్యగలను", అన్నాడు.

అబూ అలీ రాజుకు వందనంచేసి ఇంటికి వెళ్ళిపోయాడు

ఆయన కొంతసేపు ఆలోచనలోపడి తన అయిదుగురు మమ్‌లూక్‌లను పిలిపించాడు. వాళ్ళు బాగా చదువుకున్నవాళ్ళు; ఆయన నౌకర్లందరిలోకీ అత్యంత విశ్వాసపాత్రులు.

ఆయన ఒక్కొక్కడికీ అయిదేసి వేల దీనారాలిచ్చి, "నేను మిమ్మల్ని పెంచి, పోషించి, పెద్దవాళ్లను చేసింది ఈ రోజు కోసమే. మీరు నన్ను ఇప్పుడు రాజునుంచి కాపాడాలి", అన్నాడు.

"ఆజ్ఞాపించండి, ప్రభూ! మీకోసం ప్రాణాలైనా ఇస్తాం". అన్నారు మమ్‌లూక్‌లు.

"మీరు తలా ఒక దారినా బయలుదేరి దేశదేశాలు తిరిగి, అన్ని దేశాలలోనూగల జ్ఞానులనూ, కవులనూ, కథకులనూ కలుసుకుని, బస్రాలో ఉండిన హసన్ అనేవాడి గాథలు సంపాదించాలి. అల్లా అనుగ్రహంవల్ల ఆ గాథలు ఎరిగినవాడు తటస్థపడితే, అతను కోరినంత ఇచ్చి ఆ గాథలు రాయించాలి. ఇది జరగనిపక్షంలో మీ యజమానికి కొరత తప్పదు", అన్నాడు అబూ అలీ.

తరవాత ఆయన అందరికీ శిఫార్సులు ఇచ్చి, ఒకణ్ణి హిందూ, సింధు దేశాలకూ, రెండోవాణ్ణి చీనా, పర్షియా పరిసరాలకూ, మూడోవాణ్ణి మగ్రిబ్ తూర్పునుంచి పడమరకూ, నాలుగోవాణ్ణి ఖురాసాన్ తదితర ప్రాంతాలకూ పొమ్మని, అయిదోవాడితో, "చూడు, ముబారక్, నువు ఈజిప్టు, సిరియా దేశాలు తిరుగు", అన్నాడు.

మంచిరోజు చూసి అయిదుగురు మమ్‌లూక్‌లూ తమ తమ మార్గాల ప్రయాణమయారు. పదకొండునెలల అనంతరం, వెళ్ళినవారిలో నలుగురు ఖిన్నవదనాలతో తిరిగి వచ్చి, తాము పర్యటించినచోట ఎంతమందిని చూసినా హసన్ వృత్తాంతం తెలిసినవాడు ఒక్కడూ కనిపించలేదని విన్నవించుకున్నారు.

అబూ అలీ గుండె చల్లబడింది, కళ్లు చీకట్లు కమ్మాయి. "అల్లా సర్వసమర్థుడు. నాకు కొరత రాసిపెట్టి ఉంది కాబోలు", అనుకున్నాడాయన.

ఈ లోపల అయిదోవాడు ముబారక్ ఈజిప్టుదేశమంతా తిరిగాడు. సిరియా కూడా చాలాభాగం తిరిగాడు. కాని అతనికి కావలిసిన సమాచారం దొరకలేదు. కైరోలో అత్యద్భుతమైన కథలు చెప్పేవాళ్ళున్నారు. వాళ్ల తండ్రులూ, తాతలూ కూడా ప్రసిద్ధ కథకులే కాని వాళ్ళు ఈ హసన్ కథ విన్న పాపాన పోలేదు. అందుచేత ముబారక్ డమా

స్కాని వెళ్ళాడు. అక్కడ తన పని నెరవేరుతుందన్న ఆశ అతనికి లేదు.

చేరినరోజు సాయంకాలం, బస కోసం వెతుకుతూ అతను వీధులవెంట నడుస్తూండగా, అతనికి ఎటుకేసో పోతున్న ఒక గుంపు అతనికంటపడింది. అందులో వీధి బేరగాళ్లూ, షాకీవాళ్లూ, గాడిదల కుర్రాళ్ళూ, ఉప్పరివాళ్లూ, వర్తకులూ, నీరు చేరవేసేవాళ్లూ, ఇంకా ఎవరెవరో ఉన్నారు. ఏమిటో తెలుసుకుందామన్న ఆసక్తితో ముబారక్ కూడా ఆ గుంపుతోబాటు పరిగెత్తబోతూండగా, ఒక యువకుడు అతనికి ఎదురు తగిలి, దుస్తులు కాళ్లకు అడ్డంపడి, కింద పడిపోయాడు.

ముబారక్ ఆ యువకుణ్ణి లేవనెత్తి, దుమ్ముదులుపుతూ, "ఈ అందరూ ఎక్కడికి అలా పరిగెత్తిపోతున్నారు?" అని అడిగాడు.

"నువు ఇక్కడి మనిషివి కాదన్న మాట. లేకపోతే మేమంతా కథలు విన బోతున్నామని నీకు తెలిసే ఉండేది. ఇషాక్ అద్భుతమైన కథలు చెబుతాడు. త్వరగా పోకపోతే హాలులో మంచి స్థలం దొరకదు. ఆయనగారు ప్రపంచంలో గల అద్భుత కథలు ఎన్నో చెబుతాడు. జనం తండోపతండాలుగా వస్తారు. ఆలస్యంగా వెళ్ళినవాళ్ల దూరంగా ఉండి పోవలసి వస్తుంది. అందుచేత నన్ను త్వరగా వెళ్ళనీ, నీకు పుణ్యం ఉంటుంది", అన్నాడు ఆ యువకుడు.

ముబారక్ అతని అంగీపట్టుకుని, "బాబ్బాబు! నన్నుకూడా అక్కడికి తీసుకెళ్ళు. నాక్కూడా మంచి చోటు చూపించు. నేను షేక్ ఇసాక్ కథలు వినటానికే మా దేశంనుంచి ఇంతదూరం వచ్చాను", అన్నాడు.

"అయితే, త్వరగా పోదాం పద", అంటూ ఆ యువకుడు ముబారక్‌తో సహా హాలుకు పరుగుతీశాడు.

హాలులోపల చల్లగా ఉన్నది. హాలు చాలా పెద్దది. మధ్యలో ఒక వృద్ధుడు కూర్చుని ఉన్నాడు. ఆయన ముఖం కళగా ఉన్నది. నుదురు ప్రకాశిస్తున్నది. ఆయనచుట్టూ మూటలు మోసేవాళ్లూ, వర్తకులూ, గొప్ప ఇంటివాళ్లూ, సమస్తమైనటువంటివాళ్లూ కూర్చుని ఉన్నారు. ఆయన గంభీరమైన కంఠంతో, తాను అనేక రాత్రులుగా చెబుతూవస్తున్న కథను విడిచినచోట అందుకున్నాడు. అయితే కథ సాగినకొద్దీ ఉద్రేకంతో ఆయన కంఠం ఖంగున మోగసాగింది. ఆయన లేచి నిలబడి, శ్రోతలమధ్యగా అటూ ఇటూ తిరుగుతూ అభినయించ సాగాడు. ఆయన శ్రోతలకు తన్మయత్వం కలిగేలాగా, "అంతే, ద్రోహులు అలాగే చస్తారు! వాళ్ళకు నరకజ్వాలలేగతి! వాళ్లని అల్లా కాపాడవలిసిందే. అతనికి అపాయం తప్పింది.



అమ్మయ్య! ... లేదు, లేదు! ఏవీ కత్తులు? ఏవీ గదలు? వెళ్ళి అతన్ని ఆదుకోవాలి! అదుగో అతని శత్రువులు పడిపోయారు. విజయం అతన్నే వరించింది. వీరాధి వీరుడికి జై! అతను తన ప్రేయసి తనకోసం వేచిఉన్న గుడారం కేసి పోతున్నాడు. ఆమె అద్భుత సౌందర్యం చూడగానే తాను ఆ రోజు ఎదుర్కొన్న ఆపదలన్నీ మరుపు కొచ్చాయి. అల్లా స్త్రీని సృష్టించింది వీరుల హృదయాగ్నిని చల్లార్చి, కామాగ్నిని ఎగదోయటానికే గదా!"

ఇషాక్ ఆ రోజు కథ ఆ విధంగా నిలిపెయ్యగానే శ్రోతలు లేచి బయటికి పోసాగారు. ఆఖరున విన్నమాటలు మళ్ళీ మళ్ళీ అనుకుంటూ ఆయన కథ నాసికి అచ్చెరువు చెందుతూ ముబారక్ వృద్ధుణ్ణి సమీపించి, ఆయన చెయ్యి కళ్ల కద్దుకుని, "బాబూ, నేను పరదేశిని. తమరిని ఒకటి అడగాలి", అన్నాడు.

"అడుగు, నాయనా. మనకు పరదేశీలంటూ ఎవరూ లేరు", అన్నాడు ఇషాక్.

"మా యజమాని అబూ అలీ అనే కథకుడు బహు దూరదేశంనుంచి తమకు వెయ్యి బంగారు దీనారాలు కాను

కగా పంపారు. ఈ యుగంలో తమ లాటి కథక చక్రవర్తి లేడని ఆయన విశ్వాసం. దాన్ని పురస్కరించుకుని తమకు ఈ బహుమానం పంపారు", అన్నాడు ముబారక్.

"ఖురాసాన్ నివాసి అయిన అబూ అలీ జగత్ప్రసిద్ధుడు. ఆయన పంపిన బహుమతిని నేను స్నేహపూర్వకంగా స్వీకరిస్తాను. కాని ప్రతిబహుమానంగా ఆయనకు నేనేదైనా పంపాలి. ఆయనకు ఏది ఇష్టమో, నేను ఏమిస్తే ఆయనకు ఎక్కువ సంతోషం కలుగుతుందో చెప్పు", అన్నాడు ఇషాక్.

ముబారక్ తన పని నెరవేరిందను కుని, ఇషాక్‌తో, "బాబుగారూ, మా యజమానికి ఐహిక సంపదల లోటు ఏమీలేదు. ఆయనకు తెలియనివి తెలుసు కోవాలని తప్ప మరే కోరికా లేదు. రాజుగారిని రంజింపజేయటానికి తమ నుంచి ఏదైనా ఒక కొత్త కథ అడగ మని వారు నన్ను పంపారు. తమకు బస్రా నివాసి అయిన హసన్ గాథ తెలిసి ఉన్నట్టయితే అది తమనుంచి తెలుసుకోవాలన్నది వారి ప్రగాఢ వాంఛ", అన్నాడు.

అవశ్య శిరోధార్యం! నీ కోరిక తీరుతుంది. ఎందుకంటే, ప్రపంచంలో ఆ కథ తెలిసినవాణ్ణి నేను ఒక్కణ్ణే! అంతకన్న విచిత్రమైన కథ ఉండదు గనక మీ యజమాని అబూ అలీ దాన్ని కోరటం కూడా సమంజసమే. దాన్ని ఒక సాధువు నాకు చెప్పాడు. ఆయన ఇప్పుడు లేడు. దాన్ని ఆయనకు చెప్పిన మరొక సాధువు కూడా లేడు. మీ యజమాని ఇచ్చిన బహుమతికి బదులుగా నేను ఆ కథ నీకు వివరంగా చెబుతాను, రాసుకో. అయితే నువు ముందుగా ఒక ప్రమాణం చెయ్యాల్సి ఉంటుంది", అన్నాడు ఇషాక్.

"మీరు కోరిన ప్రమాణం చెయ్యటమే కాదు దాన్ని నిలుపుకోవటానికి నా ప్రాణాలైనా బలిపెడతాను", అన్నాడు ముబారక్.

"మంచిది. ఈ కథ ఎలాటిదంటే దాన్ని అందరికీ చెప్పరాదు. మంచి మేధావులకు మాత్రమే చెప్పాలి. అందు చేత, ఈ కథలో ఒక్క ముక్కకూడా అయిదు రకాల మనుషులకు చెప్పబక దని నువు నీ పక్షానా, నీ యజమాని పక్షానా ప్రమాణం చెయ్యాలి. ఆ అయిదు రకాల మనుషులు ఎవరంటే, దాని స్వారస్యం గ్రహించలేని మూఢులూ, దాన్ని ద్వేషించే కుత్సితులూ, దాన్ని అవగాహన చేసుకోలేని మందబుద్ధులైన బడిపంతుళ్లూ, ఆ తరగతి కిందికే వచ్చే వెర్రిబాగులవాళ్ళూ, దానినుంచి నీతి గ్రహించలేని మత విద్వేషులూనూ", అన్నాడు ఇషాక్.

ముబారక్ అదేప్రకారం అల్లామీద ప్రమాణంచేశాడు. అతను వెయ్యి దీనా

తన్ను తానైతే చూడటం మానగలి గాడు కానీ, అందర్నీ తనకేసి చూడ కుండా ఎలా ఆపగలడు ?

—అయినా అతనె తో ఆలోచించి అందరూ పదిన్నరకు ఆఫీసుకొస్తే, ఆ రోజున మాత్రం కచ్చితంగా తొమ్మి దింటికే ఆఫీసు చేరుకున్నాడు మాధవ రావు. ఆటోదిగి డబ్బులుఇచ్చి, తిన్నగా తన గదిలోకి వెళ్ళిపోయాడు. అమ్మయ్య 'బ్రతికాను!' అని అనుకొన్నాడు మాధవ రావు.

అరగంట గడిచింది.

ఆఫీసరు రావటానికి ముందు గది తుడిచేపని ప్యూన్ చెంగయ్యది. కానీ ఆ రోజు అతనొచ్చేసరికే, ఆఫీసర్ గారి గదిలో లైటుంది అంటే ఆయనొచ్చి పనిచేసుకొంటున్నారన్నమాట!- అయినా చూడ్డానికి వెళ్లాడు, చెంగయ్య ఆ గది లోకి.

గదిలోకి వచ్చిన చెంగయ్యకోసం కోలెడంత ఆశ్చర్యం ఆ గదిలో ఉంది. తెరతొలగించి లోపలకు రాగానే 'అయ్య గారి' సీటులో ఎవరో కొత్తవ్యక్తి -ఎవ రయ్యా నువ్వు ? అని అడగబోయి క్షణం తమాయించుకొని చూశాడు.- అవునూ, తన అయ్యగారే !-

అరె' ఏమిటిలా అయిపోయారు?- అనుకొన్నాడు చెంగయ్య.

గదిలోంచి బయటికి వచ్చేదేకానీ, చెంగయ్యకేమీ తోచలేదు. ఏ పని చేయాలో, ఏ పని చేయకూడదో అర్థం కాలేదు. అయ్యగారు ఇలా అయిపోయా రంటే దానికి కారణ ఏమై వుంటుందా ?" అని చాలా సేపు తనలో తనే ఆలోచించు కున్నాడు. కానీ అతనికేదీ సరైన కారణం తట్టలేదు.

ఇంక తన ఆలోచన పనికిరాదని అప్పుడేవచ్చిన రాఘవరావుతో చెప్పాడు. రాఘవరావు క్షణం ఆశ్చర్యపోతూ, ఆ తర్వాత తమాయించుకొని "నువ్వు చెప్పేది నిజమేనంటావా ?" అని అడి గాడు

"కావాల్సివస్తే మీరేవెళ్ళి చూడండి" అన్నాడు చెంగయ్య.

రాఘవరావుకు వెళ్లొకసారి చూస్తే బాగుండును అనిపించింది. కానీ, ఏ కార ణమూ లేకుండా వెడితే, ఆయన ఏమను కుంటాడో, ఏమంటాడో అనే సందేహం వచ్చి ఊరుకుండిపోయాడు.

ఆ తర్వాత మూర్తివచ్చాడు లక్ష్మణ రావు వచ్చాడు. పరాంకుశం, పార్వ తీశం అందరూ వచ్చారు.

అందరూ కలిసికట్టుగా ఆలోచించినా కూడా ఎవరికీ కారణం ఏమైవుంటుందో తట్టలేదు.

చివరకు బెనర్జీవస్తే, ఈ మిస్టరీ విడు తుందనుకొన్నారు రోజూ వేళకే వచ్చే బెనర్జీ ఆ రోజు ఓ గంట ఆలస్యంగా, పదకొండున్నరకు వచ్చాడు. అతను రానానే అందరూవెళ్ళి అతను చుట్టుముట్టి జరిగింది చెప్పారు.

బెనర్జీ ఆశ్చర్యపోయాడు - "నిజం గానా ?"

"నిజమే!" అన్నారు అందరూ ఏకకంఠంతో.

చివరకు నెమ్మదిగా అన్నాడు పార్వతీశం. "మీకు మాధవరావుగారు ఆపీసరే కాక స్నేహితుడు కూడాగదా! ఈ మిస్టరీ ఎలాగైనా మీరే విడగొట్టాలి!"

అందరూపార్వతీశాన్ని బలపరిచారు.

అసలు బెనర్జీకే వెళ్ళి మాధవరావును చూడాలని వుంది ఎలా వుండి ఉంటాడు మాధవరావు?

—"ఊహించుకోవటంకన్నా చూసి వస్తేమేలు' అనుకొని ఏ కారణం లేకుండా ఎంత స్నేహితుడే అయినా ఆఫీసరు దగ్గరకు వెళ్ళటం బాగుండదని, ఓ ఫైల్ తీసి పట్టుకొని ఆపీసరు రూంలోకి నడిచాడు బెనర్జీ.

మాధవరావు రూం ముందున్న తెరలు తొలిగించుకొని, లోపలకు అడుగుబెట్టిన బెనర్జీ ఉలిక్కిపడ్డాడు. 'అందరూ చెప్తే నమ్మలేదుగానీ, మాధవరావు ఇలా అయిపోయాడేం?" అనుకొన్నాడు.

బెనర్జీని చూశాడు మాధవరావు చేతిలోవున్న పెన్సిలు కిందపెడుతూ అన్నాడు!"రా—"

మాధవరావు టేబిల్ మీద ఫైల్ పెట్టాడు, బెనర్జీ. అతని ముందు వున్న కుర్చీలో ఒకదాంట్లో కూర్చుంటూ అన్నాడు! "ఆఫీసంతా గొడవగా ఉంటే నమ్మలేకపోయాను!"

"ఏం సంగతి?"

"ఏం సంగతేమిటి? ప్రొద్దున్నలేచాక అద్దంలోకి ఒకసారి చూసుకొన్నావా, లేదా?—" నవ్వుతూ అడిగాడు బెనర్జీ.

మాధవరావు ఏమీ అనలేదు.

"నిన్నటి వరకూ ప్రాణంలా పెంచుకొన్నావుగదా ఆ జుట్టును, ఈ రోజు తీసేసి ఇలా వచ్చేశావేం? నిన్ను అసలు ఎవరూ గుర్తుపట్టేటట్లుగా లేవు. అయినా ఏం అలా తయారయ్యావు?"

మాధవరావు నవ్వాడు. "కారణం ఏమీలేదు."

బెనర్జీ నమ్మలేదు! "ఆ నీ ప్రాణం పోయినా ఒప్పుకొనేవాడివి కానీ, ఆజుట్టు తీసేవాడివి కావు. కానీ ఈ రోజు ఇంత ఇదిగా క్రాపు చేయించుకొని బుద్ధిమంతుడిలా వచ్చావంటే కారణం ఉండితీరాలి!"

నెమ్మదిగా అన్నాడు మాధవరావు "నువ్వన్నదీ రైటే! నాకు పెళ్ళి సెటిలయింది."

"సరళతోనేనా?" అనడిగాడు బెనర్జీ బెనర్జీకి మాధవరావు సరళను చేసుకుంటున్నాడన్న సంగతి తెలుసు.

"అవును! సరళనే!"

"అయితే దానికి ఈ కేశ త్యాగం ఎందుకోయ్?"

మాధవరావు నవ్వుతూ అన్నాడు "బాయ్‌ఫ్రెండ్‌గా ఎన్ని వేషాలు వేసినా ఒప్పుకొంది సరళ. కానీ భర్తగా అయితే బుద్ధిమంతుడిలాగే ఉండాలట! ఈ హిప్పీ వేషాలు, ఈ వెధవ్వేషాలు ఉంటే పెళ్ళి చేసుకోనందిరా! ఏంచెయ్యను., పెళ్లాం ముఖ్యమా? ఈ జుట్టు ముఖ్యమా?—అందుకే..."

బెనర్జీ ఆశ్చర్యంతో నోరుతెరిచాడు.